విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 03 మే 2025


# సేవ్ ఆర్డీటీ... సేవ్ అనంత

- ఆర్డీటీ లేని అనంతను ఊహించుకోలేం
- బడుగు, బలహీన వర్గాల పాలిట మహనీయుడు విన్సెంట్ ఫెర్రర్
- అనంత జిల్లాకు ఫాదర్ సేవలు మరవలేనివి
- పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించిన ఆర్డీటీ
- ప్రజలలో మరువలేని మహనీయుడుగా ఫాదర్
- ఆర్డీటిని కాపాడుకుందాం అంటున్న పలువురు మేధావులు




రాప్తాడు, మే 2 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో నాడు కరువు పరిస్థితులతో బడుగు బలహీన వర్గాల ప్రజలు కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంత జిల్లాలో నిరుపేదలకు అండగా నిలవాలని 1969 లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటిని సంస్థను స్థాపించడం జరిగిందిని అప్పటినుండి ఇప్పటివరకు దాదాపుగా దశాబ్దాల కాలంగా అనంత జిల్లాలోని మహిళ సంఘాల సాధికారత అడుగులు వేస్తూ ప్రజల యెక్క జీవన పరిస్థితులు మెరుగుపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని చదువుకొనే బడి పిల్లలను సైతం బడిలో చేర్పించి ఉన్నత విద్యను అందించిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని అనంత జిల్లాలో ఆర్డిటి సేవలను ఎన్నటికి మరువలేనివని అదేవిధంగా నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడంతో వైద్యం వ్యవసాయం అన్ని రంగాల ప్రజలను ఆదుకోవడం జరిగిందని అలాంటి ఆర్డీటీ సేవలను నిలిపివేయడం చాలా దారుణమని ప్రజల్లో బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనంత జిల్లాలో ఆర్ డి టి సంస్థ నిరుపేదల పాలిట ఒక వరం లాంటిదని అలాంటి సేవలను స్వచ్ఛందంగా కాపాడుకోవడం మనందరి బాధ్యతని నేడు పలు కారణాలతో నిధులు రాకుండా ఆపివేయడంతో ఎన్నో కుటుంబాల్లో దీనస్థితిలోకి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆర్డీటీ సేవలు కొనసాగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. అనంత జిల్లా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇళ్లు కట్టించడమే కాకుండా ఎక్కడ కూడా ప్రతిఫలం ఆశించకుండా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నాడు సేవలు ప్రారంభించారని... ఆయన భౌతికంగా లేకుండా ఆయన వారసుడు అయిన మాంఛో ఫెర్రర్ సేవలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, జిల్లాలోని రాజకీయ నేతలు పార్టీలకు అతీతంగా అనంతలో ఆర్డీటీ సేవలు కొనసాగేలా చొరవ చూపాలని కోరారు. కరోనా సమయంలో ఆర్డీటీ ఆసుపత్రుల్లో అందించిన సేవలు మరువలేనివని.. నేటికీ వైద్యసేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని నిరుపేదలే స్వచ్ఛందంగా చెబుతున్నట్లు వారి మాటల్లోనే స్పష్టమవుతోందని గత నాలుగు దశాబ్దల కిందట తీవ్ర కరువు కోరల్లో చిక్కుకున్న అనంత జిల్లాను ఆర్డీటీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఆదుకున్న మాంచో ఫెర్రర్ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచారని ఆయన సేవలు మరువలేనివని నాటికీ..నేటికీ.. ఆర్డీటీ లేని అనంతను ఊహించుకోలేం అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చేసిన మహనీయుడు ఫెర్రర్ అని.. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఆర్డీటీ సేవలు మన జిల్లాలో కొనసాగేలా పోరాడదామని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు నూతన జిమ్‌లు.



ధర్మవరం , మే 2 (అనంతప్రభ )
ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ధర్మవరం పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ నిధుల ద్వారా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఐదు జిమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ జిమ్‌లు ప్రజల శారీరక ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు తోడ్పడేలా ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు కానున్నాయి. ఈ జిమ్‌లను జనసాంద్రత కలిగిన వంటి శివనగర్, ఎం.జీ కాలనీ, దుర్గా నగర్, రామ్ నగర్, పోలీస్ క్వాటర్స్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారితో కలిసి ఆయా ప్రాంతాల్లో స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి సుజనాభిప్రాయాలు సేకరించి, తగిన సౌకర్యాలు ఉన్న ప్రదేశాల ఎంపిక జరగనుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఆరోగ్యభద్రతకు అవసరమైన వాయవ్య సాధనాల సదుపాయం మరియు యువతతో పాటు అన్ని వయసులవారూ ఈ జిమ్ముల ద్వారా లాభం పొందగలుగుతారు అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, కుంచుపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటి ని కాపాడుదాం, ఆర్డిటిని రక్షిద్దాం

- ఆర్డిటి సేవ్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల ఎంపీపీ
- ఆర్డిటికీ అండగా పెద్ద ఎత్తున ర్యాలీతో ఎంపీపీ వెంట కదిలిన మహిళలు
- నిరుపేదలకు నీడనిచ్చిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్
- అనంత జిల్లాకు అండగా, ఆర్డిటి సేవలు మరువలేనివి
- ఆర్డిటి సేవలను కొనసాగించండి ఎంపీపీ హేమలత






ఆత్మకూరు మే 2 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్డిటిని కాపాడుకుందాం రక్షిస్తాం (సేవ్ ఆర్ డి టి ) కార్యక్రమ ర్యాలీ తో శుక్రవారం రోజున పెద్ద ఎత్తున మహిళలతో శ్రీ కనకదాస కళ్యాణ మండపం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు స్వచ్ఛందంగా మహిళలతో ర్యాలీతో కదిలారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి ఆర్డిటిని కాపాడుకుందాం....కార్యక్రమ ర్యాలీతో మండల తహశీల్దారు కార్యాలయం నందు వినతిని ప్రభుత్వానికి విన్నవించారు. అనంతరం మండల ఎంపీపీ మాట్లాడుతూ స్పెయిన్ దేశస్తుడైన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ప్రపంచ దేశాలలో అన్నింటికన్నా నిరుపేద దేశంగా ఉన్న భారతదేశానికి సహాయాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో నిరుపేదలను కుటుంబాలను ఆదుకోవాలని 1969 లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ భరత దేశంలోని మహారాష్ట్ర కు రావడం జరిగిందని అక్కడ మహారాష్ట్ర ప్రభుత్వం మీ సహాయం అవసరం లేదని ఫెర్రర్ ను నమ్మకపోగా ఫెర్రర్ తిరిగి స్వదేశానికి పంపడంతో ఎలాగైనా నిరుపేదలకు సహాయాన్ని అందించాలనే తన ఆశయానికి (తపనకు) ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ భారతదేశంలోని అప్పటి కొంతమంది ప్రముఖులైనా ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర రాష్ట్రమైన అనంతపురం జిల్లా కరువు జిల్లాగా నిరుపేద జిల్లాగా గుర్తించి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాసు బ్రహ్మానంద రెడ్డి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తో కలిసి చర్చలు జరపగా కరువు జిల్లాగా ఉన్నటువంటి అనంతపురం జిల్లాలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్ డి టి సంస్థ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని అనంతపురం జిల్లాలోని ఆర్డిటి సంస్థ ను స్థాపించడం జరిగిందని అది కూడా అనంతపురం జిల్లాలోని మొదటిగా కళ్యాణదుర్గం ఎంచుకోవడం జరిగిందిని అప్పటినుండి మహిళా సంఘాలను సాధికారత దిశగా అడుగులు వేస్తూ విద్య, వైద్యం, వ్యవసాయం అన్ని రంగాలలో కూడా ఆర్డిటి యొక్క సహాయాన్ని అందిస్తూ అంచలు అంచలగా జిల్లాలోని నిరుపేదలకు నీడనిస్తూ సహాయాన్ని అందించిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ ఆమె అన్నారు. అలాంటి ఆర్డిటి సంస్థ సేవలను నేడు కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సేవలను నిలిపివేయడంతో ఆర్డిటిని సహాయాన్ని పొందిన ప్రతి ఒక్క స్వచ్ఛందంగా ముందుకు కదిలి వచ్చి ఆర్డిటి సేవలను కొనసాగించాలంటూ ఆత్మకూరు మండల కేంద్రంలోని బస్ స్టాప్ దగ్గర మానవహారంగా ఏర్పడి మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తూ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డిటి సేవలను పునర్దరించాలంటూ ప్రభుత్వానికి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి, మండల సుబ్బర. ఎంపీపీ హేమలత, వైస్ ఎంపీపీ, విజయ్ కుమార్ నాయక్, ఓబి టైలర్ వెంకటేశులు, కే .వెంకటేశులు గురుకుల కోచింగ్ ఉపాధ్యాయులు నరసింహులు, ముట్టాల పెద్దన్న, సింగంపల్లి వెంకటేశులు, సిద్ధరాంపురం రత్నమ్మ, డీలర్ రాజశేఖర్, ఆర్టీసీ కండక్టర్ లక్ష్మీనారాయణ, గోవిందు, ఆటో నల్లమ సింగంపల్లి పోలన్న, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

## పదవుల పండుగ..వైయస్సార్ సీపీ క్యాడర్ లో నూతనోత్సాహం




అనంతపురం, మే 2 (అనంతప్రభ )
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోని అనుబంధ విభాగాల కార్యవర్గం ను నియమిస్తు కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీచేసింది.
వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర అనుబంధ విభాగాలలో నియమితులైన నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విడపనకల్లులో సాధారణ సర్వసభ్య సమావేశం



ఉరవకొండ, మే 2 (అనంతప్రభ )
విడపనకల్ మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం విడపనకల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కరణం పుష్పావతి భీమిరెడ్డి అధ్యక్షతన,ఎంపీడీవో షకీల బేగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.పలువురు ప్రజాప్రతినిధులు వారి గ్రామాల సమస్యలను సమావేశంలో లేవనెత్తడం జరిగింది.ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఫోటో కాల్ పాటించడం లేదని అధికారుల వ్యవహార శైలి గురించి సభదృష్టికి తీసుకురావడం జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి వెళితేనే ప్రజాసమస్యలు తీరుతాయని,ప్రతి అధికారి కూడా రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని,ప్రోటోకాల్ పాటించాలని అధికారులకు తెలిపారు.ముఖ్యంగా గ్రామాలలో ఈ వేసవి కాలంలో త్రాగునీటి కొరత రాకుండా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హనుమంతు,ఏవో భాస్కర్,ఈవోపిఆర్డి సత్యబాబు,వివిధ శాఖ ముఖ్య అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





యాడికి, మే 2(అనంత ప్రభ )
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడానికి విచ్చేసిన జెసి అస్మిత్ రెడ్డిని యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో యాడికి మరియు పెద్దవడుగూరు మండల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా రైతులకు అందించే వ్యవసాయ పనిముట్లతో పాటు, నేల ఆరోగ్య పత్రాలు, కిసాన్ డ్రోన్ మంజూరు పత్రాలు తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తామని వ్యవసాయ పనిముట్లు అవసరమైన రైతులందరికీ రాయితీపై ఇస్తామని ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, ఈవో ఆర్డీ శశికళ, గుత్తి వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాదాల అనిల్, పరిమి చరణ్, విశ్వనాథ్, తిరంపురం నీలకంత, రవికుమార్ రెడ్డి, జల్లా గంగిరెడ్డి, చందన హరినాథ్ రెడ్డి, నెట్టికంతయ్య, చలమారెడ్డి, అనిత, కోడూరు నీలకంఠారెడ్డి, వెలిగండ్ల ఆదినారాయణ, తాంద్ర విక్రమ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ స్టేడియం నందు గుజరాత్,హైదరాబాద్ మ్యాచ్ తిలకించిన కోటేగంటి నబి రసూల్




తాడిపత్రి, మే 2 (అనంతప్రభ )
గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్పోర్ట్స్ ఇంటి లీవ్స్ నరేంద్ర మోడీ స్టేడియం నందు ఈరోజు గుజరాత్ హైదరాబాద్ మ్యాచ్ జరుగుతున్న సందర్భంగా ఈ స్టేడియం నందు టికెట్ తీసుకుని క్రికెట్ చూసేందుకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం
జిల్లా ఉపాధ్యక్షులు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం
గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ ఆయనతో పాటు ఆంధ్ర తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అందరూ చాలామంది క్రికెట్ స్టేడియంలో చూస్తున్నారు


## బాలికల ఉజ్వల భవిష్యత్తు కోసమే కిషోర్ వికాసం



యాడికి, మే 2(అనంత ప్రభ )

యాడికి మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామ సచివాలయంలో బాలికలకు సచివాలయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మార్కే రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మి మరియు సచివాలయ అధికారులు, అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ బాలికల ఉజ్వల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం కిషోర్ వికాస కార్యక్రమం ఏర్పాటు చేసిందని, కిషోర్ వికాసం అనేది 12 నుంచి 18 సంవత్సరాల వయసు గల కౌమార బాలికలు వారు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించి వారిని మరింత శక్తివంతులు చేయడమే లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా బాలికల సమస్యలు, ఆరోగ్యవంతమైన అలవాట్లు, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, బాలికల నైపుణ్యాలు పెంపొందించడం మొదలైన వాటి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ మోక్ష లక్ష్మి, అంగనవాడి టీచర్స్ జయమ్మ, పద్మావతి, వాణి లత, ఆశ వర్కర్ ఎస్తేరు రాణి, వివోఏ రామాంజనేయులు, పి లక్ష్మి, బాలికలు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ దడియాల ఆదిని పరామర్శించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



యాడికి, మే 2(అనంత ప్రభ )

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న యాడికి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దడియాల ఆదిని శుక్రవారం తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అతని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, విశ్వనాథ్, గండికోట లక్ష్మణ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణి



యాడికి, మే 2(అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రానికి చెందిన రైల్వే ఇంజనీర్ శశిధర్ తన మనవడు అకిరా రెండవ జన్మదినము సందర్బంగా శుక్రవారం మండల కేంద్రములోని బస్టాండ్ సమీపములో చిరు వ్యాపారస్థులకు 22 గొడుగులు పంపిణి చేశారు. వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉండడముతో వారికి నీడ కోసము శశిధర్ కోరిక మేరకు మిత్రులు పంపిణి చేశారు. చిరు వ్యాపారస్థులు అకిరాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో జొన్నల వెంకటేష్, ఆకుల సురేష్, అరుణ్ బాబు, జివిష్టి రవి, మధురెడ్డి, రంగనాయకులు, రామాంజి తదితరులు పాల్గొన్నారు

## నేడు శ్రీవల్లి సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఆత్మకూరు మే 2 (అనంతప్రభ )

ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 03-5-2025 తేదీ శనివారం వైశాఖ మాస శుద్ధ షష్ఠి పురస్కరించుకుని ఉదయం 10:00 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహోత్సవం నిర్వహించబడును. అలాగే ఉదయం 09:30 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించబడును . పాలాభిషేకం టికెట్ -100 -00 , కల్యాణోత్సవం టికెట్ -600-00 .

సమయానికి ముందే సేవా టికెట్లు పొందవలెనని కోరుచున్నాము . భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రుల గుదురని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

## వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఎస్.సి.సెల్ జనరల్ సెక్రటరీ విభాగం అధ్యక్షులు గా.జూటూరు మారుతీ



అనంతపురం, మే 2 (అనంత ప్రభ)

వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో వై.ఎస్ ఆర్.పార్టీ లొ వివిధ విభాగలకు పార్టీ పదవులు ఈవాడం జరిగింది. అందులో భాగంగా ఇంద్ర నగర్ నల్బయ్ తొమ్మిది వార్డ్ నందు జూటూరు మారుతీకి టౌన్ ఎస్.సి.విభాగం జనరల్ సెక్రటరీ పదవి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ మాజీ యమ్.యల్.ఏ.అనంత వెంట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జూటూరు మారుతీకి పదవి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ రమణ రెడ్డి మరియు మహిళావై.ఎస్.ఆర్.పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పోలుగోని మారుతీ పదవి వచ్చినందుకు ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## శ్రీ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు

యాడికి, మే 2(అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో శ్రీ మార్కండేయ స్వామికి పద్మశాలియ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాముననే ఆలయ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాది పూజలు నిర్వహించి, ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఏర్పాటు చేసి ఆలయం లోపల ఊరేగించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జానపాటి గురుస్వామి, వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, సెక్రటరీ లింగంపల్లి నాగ రంగయ్య, కోశాధికారి కుంటుమల్ల ఫణి, జాయింట్ సెక్రెటరీ పోకూరి చిట్టి తదితర పద్మశాలియ



సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వెక్తం చేసిన అనంతపురం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యల్ నాగేంద్ర

ఉరవకొండ, మే 2 (అనంతప్రభ )

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నుండి గర్వించదగ్గ నాయకులుగా రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న మైలురాయి నిర్ణయాన్ని ఓబీసీ మోర్చా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నది.


ఈ సాహసోపేతమైన మరియు పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం, సమాచార విధాన రూపకల్పన మరియు భారతదేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది ఇది బిజెపి నిబద్ధత

భారతదేశంలో చివరి సమగ్ర కుల గణనను బ్రిటిష్ ప్రభుత్వం 1931లో నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల డేటా తప్ప, జాతీయ స్థాయిలో అధికారిక కుల గణన జరగలేదు దశాబ్దాలుగా, ఖచ్చితమైన డేటా లేకపోవడం ఇతర వెనుకబడిన తరగతులు మరియు ఇతర అణగారిన వర్గాలకు సంక్షేమ విధానాలను రూపొందించడం మరియు అమలు చేయడంలో ఆటంకం కలిగించింది.

94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత నిబద్ధత కు నిదర్శనం

2010లో, యుపిఎహయాంలో, కుల గణనను పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి, పారదర్శక గణన కాకుండా సర్వేను మాత్రమే నిర్వహించాలని ఎంచుకుని సమాజాన్ని మోసం చేసింది సామాజిక ఆర్థిక మరియు కుల గణన నుండి వచ్చిన డేటా ఎప్పుడూ పూర్తిగా విడుదల కాలేదు మరియు స్పష్టత మరియు పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ఆలోచన దెబ్బతింది.

కాంగ్రెస్ మరియు దాని కూటమి భాగస్వాములు కుల



గణనను కేవలం రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయి అనే విషయం అందరు గమనించాలి.

సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం మరియు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఖచ్చితమైన డేటా అవసరమని మేము విశ్వసిస్తున్నాము జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చడం ద్వారా విధాన రూపకల్పన మరియు అందరి అభివృద్ధి మాటలలో కాకుండా వాస్తవంలోకి వెళ్లనున్నది

కుల గణన నిర్వహించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక మరియు సాహసోపేతమైన అడుగు, ఇది అణగారిన వర్గాలకు సాధికారత కల్పిస్తుంది, దేశం యొక్క సామాజిక మరియు ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క సుదీర్ఘ అవకాశవాదం మరియు నిష్క్రియాత్మక చరిత్రను బహిర్గతం చేస్తుంది. సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా పైకి లేచి, దేశ నిర్మాణం యొక్క నిజమైన స్ఫూర్తితో ఈ జాతీయ జన గణన కు మద్దతు ఇవ్వాలని మేము అన్ని రాజకీయ పార్టీలను మరియు వివిధ వర్గాలను మేధావులను కోరుతు శ్రీ నరేంద్ర మోదీ గారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాము

సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ కలిసి, మరింత న్యాయమైన మరియు సమగ్ర భారతదేశం వైపు ముందుకు సాగాలి అని ఓబీసీ మోర్చా పిలుపునిస్తున్నది

## జీవితంలో ఇదొక ముఖ్యమైన ఘట్టం..జిల్లా ఎస్పీ...

పుట్టపర్తి , మే 2 (అనంతప్రభ )

పదవీ విరమణ చేయడం జీవితంలో ప్రతి ఉద్యోగికి ముఖ్యమైన ఘట్టమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు పేర్కొన్నారు.

జిల్లాలో పనిచేస్తున్న, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, , హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య పదవీ విరమణ చేయడంతో శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో వీరు అందించిన సేవలను కొనియాడారు. వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ గారు ప్రశంసించారు.

ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును




కనబరిచారని, ఇకనుండీ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.

అనంతరం ఎస్పీ గారు వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు, ఏవో సుజాత ,సూపర్డెంట్ మల్లికార్జున ,, ఎస్బి,సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ఐ లు మహేష్, వలి,,ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాల సంరక్షణ సదనాలు రిజిస్ట్రేషన్ ను మరియు వారి అనుమతులను పరిశీలన

పుట్టపర్తి , మే 2 (అనంతప్రభ )

స్థానిక కలెక్టరేట్ వారి కార్యాలయం నందు జిల్లాలో ఉండే బాల సంరక్షణ సదనాలు నిర్వహణ కొరకు బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం అనుమతి కొరకు రాష్ట్రస్థాయిలో దరఖాస్తు చేసుకున్నారు.

ఈ సదనాల నిర్వహణ సంబంధించి జిల్లాస్థాయి సిఫార్సు కమిటీ గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు కలెక్టరేట్ నందు శ్రీ అభిషేక్ కుమార్ ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కమిటీ వారు సదనాలు రిజిస్ట్రేషన్ ను మరియు వారి అనుమతులను పరిశీలించడం జరిగింది, ఈ కమిటీ సభ్యులు బాలల సంరక్షణ సదనాల యొక్క పత్రాలను వారి అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ జిల్లా నందు తొమ్మిది బాలల సంరక్షణ సదనాలు ఉన్నవి అందులో మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ద్వారా



03 సదనాలను నిర్వహించడం జరుగుతున్నది.

ఏర్పాటు చేయబడిన కమిటీ నందు శ్రీమతి శ్రీదేవి పిడి ఐసిడిఎస్, శ్రీ ఖలీల్ బాషా డిపిఒ, శ్రీ మహేష్ డిసిపిఒ, శ్రీ వినోద్ ఏడి డిజేబుల్ వెల్ఫేర్, శ్రీ శ్రీనివాసులు మహిళా డిఎస్పి, శ్రీ ఓబుల్ పతి సభ్యులు సిడబ్ల్యుసి, శ్రీమతి ఆదినారాయణమ్మ సభ్యులు జెజెబి, రిజిస్టర్ సొసైటీస్ వారు కమిటీ సభ్యులుగా ఉంటారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి నాగలక్ష్మి మరియు శ్రీ మురళీధర్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయాన్ని అందించిన రూపానాయక్ తండా ఉద్యోగులు..



ఉరవకొండ మే 2 (అనంత ప్రభ

రూపానాయక్ తండాలో కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో పాల్టీయా వెంకటేష్ నాయక్ మృతి చెందారు. అయన భార్య అనారోగ్యం మృతి చెందింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు పెద్దకుమార్తె యశోద వికలాంగురాలు, రెండో కుమార్తె నిర్మల బాయి తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ లో పీజీ చదువుతుంది, వారి పరిస్థితులను గమనించి గ్రామ యువత నాగరాజు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకోని ఉద్యోగులను, గ్రామ యువతను మన గ్రామం కోసం ఏదైనా చేయాలనే సంకల్పన బలంతో ఉద్యోగు సంఘాలు, గ్రామ యువత సహాయంతో వారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం మాన్సంగ్ నాయక్ వాల్య నాయక్, రవీంద్ర నాయక్, మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాప్తాడు అసెంబ్లీ సంస్కృతి కార్యక్రమాల విభాగ అధ్యక్షులుగా ఓబి వెంకటేష్



ఆత్మకూరు, మే 2 (అనంత ప్రభ)

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చొరవతో రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ సాంస్కృతి కార్యక్రమాల అనుబంధ విభాగం అధ్యక్షులుగా ఆత్మకూరు మండలానికి చెందిన ఓబి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త , మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఓబి వెంకటేశులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గవిమఠం పీఠాధిపతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ, మే 2 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ చెందిన గవిమఠం పీఠాధిపతులు, జగద్గురువు శ్రీ చెన్నబసవ రాజేంద్రస్వాముల వారిని శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. వయసు రీత్యా ఇటీవలే పీఠాధిపతి అనారోగ్యానికి గురయ్యారు. విషయాని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే. విశ్వేశ్వరరెడ్డి ఉరవకొండ గవిమఠం చేరుకుని స్వామివారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వామి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. తదనంతరం పీఠాధిపతుల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ధోబి ఘాట్లు దగ్గర కరెంటు బోరు రిపేర్ చేయించి రజకులకు ఉపాధి కోసం కల్పించాలి




శింగనమల, మే 2 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలో కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ధోబి ఘాట్లు దగ్గర కరెంటు బోరు చెడిపోయి రజకులు ఇబ్బంది పడుతున్నారు అనంతపురం మున్సిపల్ కమిషనర్ కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే బోర్ రిపేర్ చేయించి రజకులు ఉపాధి కోసం కల్పించాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ జిల్లా జిల్లా అధ్యక్షుడు సి నాగప్ప రజక వృత్తి దారుల సమాఖ్య స్థానిక నాయకులు కుల్లాయప్ప నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలు వచ్చారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నిశాంత్ రెడ్డి

అనంతపురం, మే 2 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి, మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ బండ్లపల్లి ప్రతాపరెడ్డికి అనంతపురం నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి ఎద్దుల అమర్నాథ్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను









## కరివేపాకుని ఇలా తింటే షుగర్ ఉన్నవారికి మంచిదట..



కరివేపాకు ఆరోగ్యానికి నిజంగా చాలా మంచిది. అంతేకాకుండా, దీనిని వాడడం వల్ల జుట్టు సమస్యలు కూడా దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు. దీనిని అనేక రకాలుగా తీసుకుంటాం. కరివేపాకు పచ్చడి, వంటల్లో వాడడం, కరివేపాకు రైస్ ఇలా ఎన్నో రకాలుగా వాడతాం. దీంతో ఆరోగ్యంతో పాటు జుట్టుకి హెల్ప్ చేస్తుంది. అయితే, జుట్టు రాలడాన్ని దూరం చేసేందుకు కరివేపాకుని ఎలా వాడాలో ఇప్పుడు చూద్దాం.

జుట్టు ఆరోగ్యానికి..

కరివేపాకు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా నెరసిపోవడాన్ని కూడా దూరం చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. ఇక మైగ్రేన్ వంటి తలనొప్పులని కూడా దూరం చేస్తుంది. దీంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను దూరం చేసి బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. హార్మన్ల సమస్యల్ని దూరం చేస్తుంది.

జుట్టుకి కరివేపాకు..

కరివేపాకు హెయిర్ మాస్క్, హెయిర్ ఆయిల్‌ని వాడడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం, తెల్లబడడం వంటి సమస్యలన్నీ దూరమవుతాయి. దీంతో పాటు జుట్టు పెరిగేలా చేస్తుంది.

చుండ్రు దూరం..

కరివేపాకుని మిక్సీ పట్టి మజ్జిగలో కలిపి పేస్టలా చేయండి. దీనని తలకు పట్టించాలి. ఆరిపోయాక నీటితో కడగాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలా చేస్తే సమస్య దూరం..

నోటి దుర్వాసన..

చాలా మందికి అనేక కారణాలతో నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి సమస్యకి కరివేపాకుతో చెక్ పెట్టొచ్చు. దీని కోసం 5 తాజా కరివేపాకులని తీసుకుని 5 నిమిషాల పాటు నమలాలి. తర్వాత మీ నోటిని నీటితో క్లీన్ చేసుకోండి. దీంతో నోటి దుర్వాసన దూరం.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..

షుగర్ పేషెంట్స్‌కి కరివేపాకు బాగా హెల్ప్ చేస్తుంది. దీనిని చట్నీలా చేసుకుని తినడం, వారి డైట్‌లో యాడ్ చేసుకోవాలి. కరివేపాకులోని ఫ్లేవనాయిడ్స్ బాడీలోని కార్బోహైడ్రేట్స్ నుండి గ్లూకోజ్‌కి జీవక్రియను నిరోధిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నిల్వల్ని నియంత్రించడంలో సాయపడతాయి.

## మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాలు ఇవే..!

జీర్ణ సమస్యలు సాధారణంగా.. అనారోగ్యకరమైన ఆహారం, నిశ్చల జీవనశైలి కారణంగా ఎదురవుతూ ఉంటాయి. మనం తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు.. శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టేయడంలో జీర్ణవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోతే.. మలబద్ధకం, యాసిడ్ రిఫ్లక్స్, ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం, త్రేనుపు, గుండెల్లో మంట, ఇరిటేటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి సమస్యలు ఎదురవుతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, పనితీరును మెరుగుపరచడంలో కొన్ని ఆహార పదార్థాలు సహాయపడతాయి. మీ జీర్ణ వ్యవస్థను రక్షంచే ఆహారాలు ఏమిటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

పెరుగు..

మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందించే మరో అద్భుతమైన ఆహారం పెరుగు. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ మైక్రోబయోమ్ సమతుల్యతను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మనం తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమై, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసే మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేయడంలో పెరుగు సమర్థంగా పనిచేస్తుంది. దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. జీర్ణక్రియ సాఫీగా జరిగి, తేన్పులతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

అల్లం..

వికారం, ఉబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి అల్లాన్ని ఎన్నో శతాబ్దాలుగా వాడుతున్నారు. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుయి. జీర్ణక్రియను ప్రోత్సహించడలో సహాయపడతాయి. అల్లం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తుంది. రోజుకు రెండు లేదా మూడు సార్లు చిన్న అల్లం ముక్కను తీసుకోవడం వల్ల తేన్పుల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

ఓట్స్..

ఓట్స్‌లో కరిగే ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగు కదలికలను నియంత్రించడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కరిగే ఫైబర్ ఫైబర్ పేగులో జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, ఇది జీర్ణవ్యవస్థ ద్వారా ఆహార మార్గాన్ని నమ్మెదిస్తుంది. దీంతో.. శరీరం పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించుకోగలదు.

బొప్పాయి..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. పాపైన్ ప్రొటీయోలైటిక్ ఎంజైమ్, అంటే ఇది జీర్ణవ్యవస్థలో ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. బొప్పాయిలో ఫైబర్ ఉంటుంది, ఇది ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

పుదీనా..

పుదీనా.. ఉబ్బరం, అజీర్ణం, వికారం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి ఔషధంలా పనిచేస్తుంది. పుదీనాలో.. జీర్ణాశయ కండరాలను సడలించడానికి సహాయపడే సమ్మేళనాలు ఉంటాయి. ఇది ఉబ్బరాన్ని నివారించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. పుదీనా జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుంది, ఇరిటేటబుల్ బౌల్ సింద్రోమ్ సమస్యను పరిష్కరిస్తుంది.



## తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరిగిపోతోందా? అయితే జాగ్రత్త ఈజీ..రుచేసుకోవచ్చు

తీపి పదార్థాలను తినాలన్న కోరిక అందరికీ ఉంటుంది. కాస్త తీపి తిన్నాక ఆ కోరిక తగ్గిపోతుంది. కానీ కొందరికి రోజురోజుకి తీపిగా ఉండే పదార్థాలను తినాలన్న కోరిక ఎక్కువైపోతూ ఉంటుంది. అలా తీపి ఆహారాల కోరిక పెరుగుతుందంటే అంటే భవిష్యత్తులో కొన్ని రకాల మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పే ఒక హెచ్చరికగా భావించాలి. అల్జీమర్స్ వ్యాధి... జ్ఞాపకశక్తి, ఆలోచన , సామాజిక సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. తీపి ఆహారం తినాలన్న కోరిక అధికంగా ఉన్నవారికి సమీప భవిష్యత్తులో ఈ అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు అధ్యయనకర్తలు. దీన్నే డిమెన్షియా అని కూడా అంటారు. డిమెన్షియా అంటే చిత్త వైకల్యం అని కూడా చెప్పుకోవచ్చు. ఇది మెదడులోని వ్యక్తిత్వం, ప్రవర్తన, మాట తీరు గురించి పని చేసే భాగాలపై ప్రభావం చూపిస్తుంది. ఇది మెదడులో ఫ్రంట్ టెంపోరల్ లోబ్స్‌లో ఉన్న న్యూరాన్లకు నష్టం కలిగేలా చేస్తుంది. నిజానికి ఈ సమస్య 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులకు వస్తుంది. ఇలాంటివారు తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరుగుతుంటే, తినకుండా తమను తాము నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

ఏమిటీ లింక్?

అమెరికా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం ఆహారంపై ఉన్న ఆసక్తికి, డిమెన్షియా వచ్చే అవకాశానికి మధ్య బంధం ఉంది. ప్రవర్తనలో మార్పులు, తీపి పదార్థాలను అధికంగా కోరుకోవడం వంటి వన్నీ కూడా డిమెన్షియా రాకకు సంకేతాలుగా చెబుతున్నారు. అతిగా తినడం, అతిగా మద్యం సేవించడం, తినేటప్పుడు మర్యాదలు పాటించకపోవడం వంటివి కూడా భవిష్యత్తులో డిమెన్షియా వచ్చే రాకను సూచిస్తున్నట్టే. ఇవే కాదు ఇంకా అనేక లక్షణాలు ఉన్నాయి. తదేకంగా చూడడం, వ్యక్తులతో అధికంగా మాట్లాడడం, చేసే పనిపై దృష్టి పెట్టలేకపోవడం, చేసిన పనే పదేపదే చేయడం వంటివి కూడా భవిష్యత్తులో ఈ వ్యాధి రాకకు సూచనలే.



చికిత్సజి

ఈ వ్యాధికి చికిత్స లేదు. అయితే లక్షణాలను మాత్రం మందుల ద్వారా తగ్గించవచ్చు. వైద్యులు ఈ వ్యాధి బారిన పడిన వారికి యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తుంటారు. ఇది అతిగా తినడం, విచిత్ర ప్రవర్తనలను తగ్గించడానికి సహాయపడతాయి. అలాగే ఫిజియోథెరపీని కూడా సూచిస్తారు. స్పీచ్ థెరపీ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారు. ఏది ఏమైనా అతి స్వీట్లు తినడం మాత్రం ఆరోగ్యానికి అనర్థదాయకం

## ఈ డ్రింక్స్ ఉదయం పూట తాగితే.. అందమైన మెరిసే చర్మం మీ సొంతం..!



ప్రకాశవంతంగా మెరిసే ముఖం కావాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ కోరిక బలంగా ఉంటుంది. ఐతే, ప్రస్తుత లైఫ్‌స్టైల్, కాలుష్యం, ఒత్తిడి, రేడియేషన్ కారణంగా.. చర్మ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్, టాన్, వైట్ హెడ్స్ వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, అందమైన ముఖం సొంతం చేసుకోవడానికి ఏవేవో క్రీమ్‌లు వాడతారు, ట్రీట్మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. కొంతమంది న్యాచురల్ ప్యాక్స్‌తో ఈ సమస్యలకు చెక్ పెట్టాలనుకుంటారు. అయితే, చర్మానికి బయట నుంచి క్లీన్ చేయడం, పోషకణ అందించడం ఎంత ముఖ్యమో.. లోపలి నుంచీ అంతే కేర్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మిలమిల మెరిసే చర్మం కావాలంటే.. దాన్ని డిటాక్స్ చేయడం చాలా ముఖ్యం. మీ చర్మం మెరుస్తూ ఉండేందుకు ప్రతి రోజూ ఉదయం తాగాల్సిన కొన్ని డిటాక్స్ డ్రింక్స్ చూసేయండి.

పసుపు టీ..

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ వంటి వివిధ ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మన చర్మంపై మొటిమలను తొలగించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. పసుపు చర్మం మంట, చికాకు వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. పసుపు టీ తాగడానికి ఒక గ్లాస్ నీళ్లలో అర స్పూన్ పసుపు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి... కొంచెం నిమ్మరసం, తేనె కలిపి గోరువెచ్చగా తాగలి. ఇలా రోజూ ఉదయం తాగితే.. స్పాట్ లెస్ బ్యూటీ మీ సొంతం.

విటమిన్ సి డ్రింక్స్..

విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ సి శరీరంలోని కెమికల్ టాక్సిన్స్ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సిలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. ఇది ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తుంది. వృద్ధాప్య ఛాయలను నివారిస్తుంది. విటమిన్ సి డ్రింక్ తయారు చేయడానికి.. రాత్రి పూట మీకు కావలిసినంత నీటిలో నిమ్మ, పైనాపిల్ , కివీ, ఆరెంజ్ సహా మీకు నచ్చిన సిట్రస్ పండ్లు వేసుకోవచ్చు. ఈ నీటిని ఉదయం పూట తాగండి. ఇది శరీరాన్ని, చర్మాన్ని శుభ్రపరిచే బెస్ట్ డిటాక్స్ డ్రింక్ అని చెప్పొచ్చు.

గ్రీన్ జ్యూస్..

ఆకుపచ్చని కూరగాయలు, పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మం నుంచి మలినాలను, వ్యర్థాలను తొలిగించి.. చర్మాన్ని డిటాక్స్ చేస్తాయి. దీంతో చర్మం తాజాగా, ప్రకాశవంతంగా మారుతుంది.

ఎలా తయారు చేసుకోవాలి..

పాలకూర, గ్రీన్ యాపిల్, కీరా, చిన్న అల్లం ముక్కను.. మిక్సీ జార్ వేసి కొన్ని నీళ్లు పోసి జ్యూస్‌లా చేయాలి. దీనికి టేస్ట్ కోసం కొంచెం నిమ్మరసం యాడ్ చేసుకోవాలి. ప్రతి రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగితే.. చర్మమే కాకుండా శరీరం మొత్తం డిటాక్స్ అవుతుంది.

దానిమ్మ జ్యూస్..

దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు చర్మంలోని మలినాలను తొలగిస్తాయి. చర్మానికి తాజాదనం, మెరుపును అందిస్తాయి. దానిమ్మలోని లైకోపీన్ మంచి రంగును ఇస్తాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా నివారిస్తుంది. మిమ్మల్ని యవ్వనంగా ఉంచుతుంది. ఉదయం పూట దానిమ్మ జ్యూస్ తాగితే.. మీ చర్మంలోని మలినాలు తొలగి ఫ్రెష్‌గా ఉంటుంది.

పుచ్చకాయ, తులసి జ్యూస్..

పుచ్చకాయ, కీరా, తులసి జ్యూస్ బెస్ట్ డిటాక్స్ డ్రింక్ అని చెప్పవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంలో నూనె స్రావాన్ని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. కీరా, పుచ్చకాయలో.. పొటాషియం కంటెంట్ శరీరంలో అదనపు సోడియంను గ్రహించడంలో సహాయపడుతుంది. దీని వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉండి.. మెరుస్తూ ఉంటుంది.

అరకప్పు పుచ్చకాయ, సగం దోసకాయ, కొద్దిగా తులసి వేసి బాగా గ్రైండ్ చేసి జ్యూస్‌ను ఫిల్టర్ చేయాలి. దీనిలో కాస్త నిమ్మరసం కలిపి.. ఉదయం పూట తాగితే చర్మం మెరుస్తుంది.

AP 4PG 03 05 2025 SATURDAY qxp_Layout 1 03-05-2025 05:59 AM Page 4



# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట.

దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.


మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహీ (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్సిబిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహీ పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com